ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.05.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఐదు దేశాల పర్యటన లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఇటలీ చేరుకుని, ఆ దేశ ప్రధానమంత్రి మెలోనితో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

2. భారత్, వియాత్నాంల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు.

3. పబ్లిక్ ప్రదేశాల నుండి పట్టుకున్న వీధి కుక్కలను స్టెరిలైజేషన్ చేసిన తర్వాత మళ్లీ వదిలిపెట్టకూడదని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది.

**4.** దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఈరోజు మరోసారి పెరిగాయి.

**------------------------------**

**PM ITALI VISIT:**

ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఇటలీ లోని, రోమ్ నగరానికి చేరుకుని ఆ దేశ ప్రధానమంత్రి మెలోనితో విస్తృతస్థాయి ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ చర్చల్లో ఇరు దేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక, రక్షణ రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడంపై ప్రధానంగా దృష్టి సారిస్తారు. దీంతో పాటు, మోదీ ఇటలీ అధ్యక్షుడు సెర్గియో మట్టరెల్లాతో కూడా సమావేశమై ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక, రాజకీయ అంశాలపై కీలక చర్చలు జరుపుతారు.

**NSD**

-------------------------------

**INDIA - NORWAY BUSINESS SUMMIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నార్వే రాజధాని ఓస్లోలో నిర్వహించిన ఇండియా -నార్వే బిజినెస్ - రీసెర్చ్ సదస్సులో పాల్గొన్నారు. ఈ ఉన్నత స్థాయి సదస్సులో నార్వే క్రౌన్ ప్రిన్స్ హాకాన్, ఆ దేశ ప్రధాని జోనాస్ గహర్ స్టోరే కూడా హాజరయ్యారు. ఉమ్మడి వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అమలులోకి వచ్చిన తర్వాత ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులలో కనిపిస్తున్న వృద్ధిని నరేంద్రమోదీ అభినందించారు. రాబోయే కాలంలో 100 బిలియన్ అమెరికా డాలర్ల పెట్టుబడి లక్ష్యాన్ని చేరుకోవడానికి, దాని ద్వారా భారత్ లో 10 లక్షల ఉద్యోగాల సృష్టికి ఇరుపక్షాల భాగస్వాములు కృషి చేయాలని మోదీ అన్నారు.

**S/B-PM- TEPA**

**NSD**

-------------------------------------

**PM-SWEDISH PM ARTICLE**

ప్రపంచ అనిశ్చితి సమయంలో ఉమ్మడి శ్రేయస్సు, సుస్థిర భవిష్యత్తు కోసం పరస్పర సహకారమే మార్గమని భారత్, స్వీడన్ దేశాలు స్పష్టం చేశాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టెర్సన్ సంయుక్తంగా రాసిన వ్యాసంలో, భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సంకుచిత విధానాలు వీడి అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఐక్యరాజ్య సమితి 80వ వార్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ పాలనా సంస్థలలో సంస్కరణలు అవసరమని స్పష్టం చేశారు. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా, 2070 నాటికి నెట్ జీరో ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవాలని భావిస్తోందని పేర్కొన్నారు. దీని కోసం 2030 నాటికి ఇరు దేశాల కూటమిని విస్తరిస్తూ, క్లీన్ టెక్నాలజీ కలిగిన నార్డిక్ దేశాలను కూడా భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు.

**NSD**

-------------------------------

**RAJNATH-VIETNAM**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ - వియత్నాం అధ్యక్షుడు తో లామ్‌తో సమావేశమై, ఇరు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు పునరుద్ఘాటించారు. అలాగే, వియత్నాం రక్షణ మంత్రి జనరల్ ఫాన్ వాన్ గియాంగ్‌తో జరిగిన ద్వైపాక్షిక చర్చ సముద్ర భద్రత, రక్షణ పరిశ్రమల అభివృద్ధిపై చర్చించారు. ఇరు దేశాలు AI, క్వాంటం టెక్నాలజీ రంగాలలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. అలాగే వియత్నాం ఎయిర్ ఫోర్స్ కాలేజీలో లాంగ్వేజ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అంతకుముందు, రాజ్‌నాథ్ సింగ్ వియత్నాం జాతిపిత హో చి మిన్ 136వ జయంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు.

**NSD**

------------------------------

**AMIT SHAH -CHHATTISGARH VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్, జగదల్‌పూర్‌లో జరిగే సెంట్రల్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు సీనియర్ అధికారులు కూడా పాల్గొంటారు. గత ఆరు దశాబ్దాలుగా నక్సలిజం కారణంగా బస్తర్ ప్రజలు అనుభవించిన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక నష్టాలను రాబోయే ఐదేళ్లలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని ప్రభుత్వం భర్తీ చేస్తుందని అమిత్ షా హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా బస్తర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన దాదాపు 200 భద్రతా శిబిరాలలో, సుమారు 70 శిబిరాలను రాబోయే ఒకటిన్నర సంవత్సరంలో ప్రజా సేవా కేంద్రాలుగా మారుస్తామని ప్రకటించారు. ఈ సేవా కేంద్రాల ద్వారా ప్రజలకు బ్యాంకింగ్, ఆధార్, రేషన్ కార్డులు, నైపుణ్య శిక్షణ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అన్ని సంక్షేమ పథకాలకు సంబంధించిన సేవలను ఒకే చోట అందిస్తారని అమిత్ షా స్పష్టం చేశారు.

**NSD**

--------------------------------

## SC-STRAY DOGS

పబ్లిక్ ప్రదేశాల నుండి పట్టుకున్న వీధి కుక్కలను వ్యాక్సినేషన్ లేదా స్టెరిలైజేషన్ చేసిన తర్వాత మళ్లీ వదిలిపెట్టకూడదని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించుకోవడానికి సుప్రీంకోర్టు ఈరోజు నిరాకరించింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం గత ఏడాది నవంబర్ లో ఇచ్చిన ఆదేశాలను సవరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ, అలాంటి కుక్కలను కేవలం జంతు సంరక్షణ శాలలకే పరిమితం చేయాలని అధికారులను ఆదేశించింది. పిల్లలు, వృద్ధులు, ప్రయాణికులపై వీధి కుక్కల దాడులకు సంబంధించిన సంఘటనలను కోర్టు ప్రస్తావించింది. ఈ ముప్పు విమానాశ్రయాలు, నివాస ప్రాంతాలతో సహా కీలకమైన పబ్లిక్ ప్రదేశాలకు చేరిందని ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమయ్యే అధికారులు కోర్టు దిక్కరణ, క్రమశిక్షణా చర్యలను ఎదుర్కోవలసి ఉంటుందని ధర్మాసనం హెచ్చరించింది. అలాగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, యాంటీ రేబిస్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేసింది.

**NSD**

----------------------------------------

## REV. FUEL PRICE HIKE

దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భారీగా పెరగడంతో.. దేశంలో ఇంధన ధరలను పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర 98 రూపాయల 64 పైసలకు, డీజిల్ ధర 91 రూపాయల 58 పైసలకు చేరింది. ముంబైలో పెట్రోల్ లీటరుకు 107 రూపాయల 59 పైసలు, డీజిల్ 94 రూపాయల 8 పైసలుగా నమోదైంది. అలాగే కోల్‌కతాలో పెట్రోల్ 109 రూపాయల 70 పైసలు, డీజిల్ 96 రూపాయల 7 పైసలకు పెరగగా, చెన్నైలో పెట్రోల్ ధర 104 రూపాయల 49 పైసలు, డీజిల్ ధర 96 రూపాయల 11 పైసలకు చేరుకుంది.

గత నాలుగేళ్ల విరామం తర్వాత ఈనెల 15వ తేదీన లీటరుకు 3 రూపాయలు పెంచిన కొద్ది రోజులకే ఈ తాజా పెంపు నిర్ణయం వెలువడింది. ఇరాన్ వివాదం, హార్ముజ్ జలసంధి గుండా జరిగే రవాణాకు ఆటంకాలు కలగడం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు భారీగా పెరగడమే ఈ దేశీయ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం.

**NSD**

-----------------------------------

## G20 FOREIGN MINISTERS MEET

అమెరికా ఈ ఏడాది అక్టోబర్ 30-31 తేదీలలో జార్జియాలోని అట్లాంటాలో జి20 విదేశాంగ మంత్రుల సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనుంది. అంతర్జాతీయ స్థిరత్వం, శ్రేయస్సును పెంపొందించడానికి ప్రపంచ అగ్రగామి దేశాల విదేశాంగ మంత్రులు ఇందులో పాల్గొంటారని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలిపారు. ప్రపంచ ఆర్థిక సవాళ్లు, అంతర్జాతీయ సహకారం, వస్తు సరఫరా వ్యవస్థ బలోపేతంపై ఈ చర్చలు జరుగుతాయి. ఈ సదస్సు అమెరికా 250వ వార్షికోత్సవ వేడుకల సమయంలోనే జరుగుతుంది. భారత్, అమెరికా, చైనాలతో కూడిన ఈ జి-20 కూటమి ప్రపంచ జీడీపీలో 85 శాతం, జనాభాలో మూడింట రెండు వంతులకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

**NSD**

---------------------------------

## PUTIN-XI MEET

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల పాటు చైనాలో పర్యటిస్తారు. ఈరోజు పుతిన్ చైనా చేరుకుంటారు. చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్‌తో సమావేశమై చర్చలు జరుపుతారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బీజింగ్ పర్యటనను ముగించిన వారం రోజుల్లోపే పుతిన్ ఈ పర్యటనకు రావడం విశేషం. ఒకవైపు అమెరికాతో స్థిరమైన సంబంధాలను కొనసాగిస్తూనే, మరోవైపు రష్యాతో బలమైన బంధాన్ని కాపాడుకోవాలని చైనా భావిస్తున్న తరుణంలో ఈ పర్యటనపై అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది. ఇరు దేశాల మధ్య ఆర్థిక సహకారంతో పాటు

కీలకమైన అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై పుతిన్, షి జిన్‌పింగ్ చర్చించనున్నట్లు క్రెమ్లిన్ తెలిపింది.

**NSD**

--------------------------------------

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు జైపూర్‌లో రాత్రి 7 గంటల 30 నిమిషాలకు జరిగే మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు, లక్నో సూపర్ జైయింట్స్‌తో తలపడుతుంది.

**NSD**

------------------------------------

**BS DP-I 19 -05-26**

**SC-STRAY DOGS**

The Supreme Court today refused to recall its earlier directions that stray dogs picked up from public places must not be released back after vaccination or sterilisation. A bench headed by Justice Vikram Nath dismissed pleas seeking modification of the November 2025 order and directed authorities to confine such dogs to shelters.

The Court cited deeply disturbing incidents of dog attacks on children, elderly persons and travellers, and said the menace had reached critical public areas, including airports and residential colonies. The bench warned that officials failing to implement the directions could face contempt and disciplinary action.

The Court also directed States and Union Territories to set up Animal Birth Control centres, ensure availability of anti-rabies vaccines, and take legally permissible measures, including euthanasia of rabid or dangerous dogs. High Courts have been asked to monitor compliance through suo motu cases.

**<><><>**

**JPG/ PTI/ 1125HRS**

**BS DP-1 19.05.2025**

**PM-SWEDISH PM ARTICLE**

India and Sweden have emphasized that cooperation will define the pathway to shared prosperity and a sustainable future at moment of global uncertainty. In an article written by Prime Minister Narendra Modi and his Swedish Counterpart Ulf Kristersson, it was highlighted that at a time of growing geopolitical uncertainty, energy insecurity and economic fragmentation, the world faces a defining choice of either retreat into narrow national approaches or strengthen partnerships.

In the article, both the Prime Ministers noted that as the United Nations marks its 80th anniversary, the value of international cooperation and multilateralism has become even more evident. They emphasized that at the same time, the need to reform global governance institutions to reflect contemporary realities has become impossible to ignore. Both the leaders mentioned that a rules-based international order anchored in international law and sovereign equality has helped create decades of stability and development. In the article, it was noted that as a major growth engine, and a responsible voice of the Global South, India's two defining milestones for the near future are to achieve developed country status by 2047 and Net Zero emissions by 2070. Both the leaders have called for a broadening and deepening of India-Sweden coalition through 2030 and have invited more countries, including Nordic partners with strong innovation ecosystems and clean technology leadership, to join and actively contribute to this effort.

**<><>ANAND/ANKIT/RISHU/1145 HRS**

Prime Minister Narendra Modi attended the India-Norway Business and Research Summit in Oslo. Crown Prince Haakon and the Prime Minister of Norway, Jonas Gahr Støre, also participated in the Summit. Addressing the business and research community, Prime Minister Modi appreciated the growth in bilateral trade and investments following the entry into force of Trade and Economic Partnership Agreement (TEPA). He underlined that stakeholders on both sides should make efforts to achieve the investment

target of 100 billion US dollars and the consequent creation of 1 million jobs in India.

**[S/B-PM- TEPA -28 SECS ]**

On the second day of his visit to Norway, Prime Minister Modi along with his counterparts from 5 nordic countries will attend the 3rd India-Nordic Summit in Oslo today. The summit will build upon the increased sectoral cooperation between India and the Nordic countries since the previous summit held in Copenhagen in Denmark in 2022. With TEPA in force, the summit will try to forge deeper trade and investment linkages. India's bilateral trade with this block is currently at 19 billion dollars. The Prime Minister will also hold bilateral meetings with the Prime Ministers of Denmark, Iceland and Finland on the margins of the Third India-Nordic Summit.

**<><><>**

On the last leg of his five-nation visit, Mr. Modi will arrive in Rome, Italy, on a two-day state visit today at the invitation of his Italian counterpart Georgia Meloni. Prime Minister Modi will have bilateral talks with Prime Minister Meloni. He will also call on the President of Italy, Sergio Mattarella.

**<><><>**

Petrol and diesel prices in Delhi has been increased by around 90 paise per litre today. According to Indian Oil, Petrol prices in the National Capital rose to 98.64 rupees per litre from 97.77 earlier, while diesel rates increased to 91.58 rupees per litre from 90.67.

**<><><>**

In IPL Cricket, Sunrisers Hyderabad defeated Chennai Super Kings by 5 wickets in Chennai last night to secure a playoff berth. Put into bat first, Chennai Super Kings posted 180 for seven in 20 overs. In reply, Sunrisers Hyderabad overhauled the target, losing 5 wickets in 19 overs.

Today, Rajasthan Royals will face Lucknow Super Giants in Jaipur at 7:30 PM.

**SJ :: MP-II 19.05.2026**

## G20 FOREIGN MINISTERS MEET

The United States will host the G20 Foreign Ministers' Meeting in

Atlanta, Georgia, on October 30-31 as Washington steps up preparations for a series of high-profile global summits later this year. US Secretary of State Marco Rubio announced yesterday that the meeting would bring together foreign ministers from the world's leading economies to advance the G20's core mission of promoting global stability and prosperity.

The discussions are expected to focus on strengthening international cooperation, addressing global economic challenges and supporting open markets and resilient supply chains, according to the State department statement.

The announcement comes as the United States prepares to host the broader G20 Leaders' Summit from December 14-15 at Trump National Doral in Miami, Florida. The summit will coincide with celebrations marking the 250th anniversary of the United States. The G20 includes major economies such as the United States, India, China, Russia, Japan, Germany, France, Brazil, Saudi Arabia, South Korea, Australia and the European Union. Together, the grouping represents around 85 per cent of global GDP and nearly two-thirds of the world's population.

**BIMAL/ IANS/0716 HRS**

**SJ :: MP-II 19.05.2026**

**PUTIN-XI MEET**

Russian President Vladimir Putin is traveling to China to meet with Chinese leader Xi Jinping less than a week after U.S. President Donald Trump wrapped up his own trip to Beijing. Putin is scheduled to be in China today and tomorrow in a visit likely to be closely watched as Beijing seeks to maintain stable relations with the United States, while also preserving strong ties with Russia. The Kremlin has said Putin and Xi plan to discuss economic cooperation between the two countries, including key international and regional issues. The visit coincides with the 25th anniversary of the Sino-Russian Treaty of Friendship signed in 2001.

**BIMAL/ NET/0753 HRS**

**BS DP-I 19-05-26**

**RAJNATH-VIETNAM**

Defence Minister Rajnath Singh has called on President of Vietnam Tô Lâm and reaffirmed India's commitment to further deepen defence cooperation between the two countries. In a social media post, Defence Minister said that the cooperation is a key pillar of the Enhanced Comprehensive Strategic Partnership between the two countries. Mr Singh said that India and Vietnam share a strong bond rooted in mutual trust, shared values and close cooperation in defence, security and regional stability.

The Minister also held bilateral meeting with Vietnamese Defence Minister General Phan Van Giang in Hanoi. Both sides reviewed the growing India-Vietnam defence partnership and discussed ways to further deepen cooperation in maritime security, defence industry, training and regional stability. The two leaders jointly inaugurated the Language Lab established at the Air Force Officers College, Vietnam. A Memorandum of Understanding in the field of AI and quantum technology was exchanged, marking another significant step in the India-Vietnam Enhanced Comprehensive Strategic Partnership.

Earlier, Mr Singh paid homage to the founding father of Vietnam, President Ho Chi Minh, at his Mausoleum on the occasion of his 136th birth anniversary. The Minister said that Ho Chi Minh's vision, leadership and unwavering commitment to national liberation and global solidarity continue to inspire generations. He added, India-Vietnam friendship remains anchored in shared values, mutual respect and enduring cooperation.

**<><>ANKIT/RISHU/1051**

**BS DP-I 19 -05-26**

**REV. FUEL PRICE HIKE**

Petrol and diesel prices were hiked by around 90 paise per litre today, marking the second increase in less than a week. In Delhi, petrol now costs 98 rupees 64 paise per litre, while diesel is priced at 91 rupees

58 paise. In Mumbai, petrol is retailing at 107 rupees 59 paise and diesel at 94 rupees 8 paise per litre. Kolkata recorded petrol prices at 109 rupees 70 paise and diesel at 96 rupees 7 paise, while in Chennai, petrol costs 104 rupees 49 paise and diesel 96 rupees 11 paise per litre.

The latest hike comes days after a 3-rupee per litre increase on May 15th, the first fuel price revision in over four years. The rise follows a sharp surge in global crude oil prices amid the Iran conflict and disruptions in the Strait of Hormuz.

**<><><>JPG/ PTI/ 1055HRS**

**SJ :: AARTI MP-I 19.05.2026**

**AMIT SHAH -CHHATTISGARH VISIT**

Union Home Minister Amit Shah will chair the meeting of the Central Zonal Council today in Jagdalpur, the divisional headquarters of Bastar, in Chhattisgarh. The meeting will be attended by the Chief Ministers and senior officials of Chhattisgarh, Madhya Pradesh, Uttar Pradesh and Uttarakhand. During his visit to Chhattisgarh yesterday, Mr Shah inaugurated a public service centre at Netanar village in Bastar district.

**V/C- VIKALP SHUKLA**

***Union Home Minister Amit Shah said the government, under the leadership of Prime Minister Narendra Modi, will compensate for the large-scale economic, social and cultural losses suffered by the people of Bastar due to Naxalism over the past six decades within the next five years. He said that out of nearly 200 security camps set up in Bastar division, around 70 camps will be converted into public service centres over the next one-and-a-half years and developed as hubs for tribal welfare.***

***Mr. Shah said these service centres will provide facilities related to banking, Aadhaar, ration cards, skill training and all welfare schemes of the Central and State governments. Vikalp Shukla, Akashvani News, Raipur.***

**<><>Vikalp Shukla, Raipur. mail, 0626 hrs**